# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 14 | మే | 2024 | పేజీలు : 8




## కర్తవ్యం కొరకు వెళ్తూ కడతీరాలకు..

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



4 లో









# తీర్పు... ఇచ్చేశారు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 13, మేజర్ న్యూస్ : ఉమ్మడి జిల్లాలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చిన్న చిన్న ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగియడం తో అధికార యంత్రాంగం , పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లా కేంద్రాలతో పాటు పట్టణాలు, పల్లెల్లో ఓటర్లు ఉత్సాహంగా ఓటేశారు. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల కు తరలి వచ్చారు. పల్లె, పట్నం తేడా లేకుండా ఓటు వేసేందుకు అసక్తి కనబరిచారు. పోలింగ్ మందకొడిగా షురూ అయిన తరువాత పెరుగుతు వచ్చింది. జిల్లా కేంద్రాలలో కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల అధికారి, కలెక్టర్లు ఎన్నికల సరళి ని పర్యవేక్షించారు. కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ , లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రత్యేకంగా పర్యవేక్షించారు. కలెక్టర్లు పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని, ఓటర్లు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఎన్నికల ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా మానిటరింగ్ చేశారు. తమ దృష్టికి వచ్చిన అంశాలను అధికారులను అప్రమత్తం చేశారు. వరంగల్ సిపి అంబర్ కిశోర్ షా తో పాటు ఆయా

మిగతా 2లో..

పోలింగ్ ప్రశాంతం

ఓటేసిన అభ్యర్థులు, ప్రముఖులు

గంట గంటకు పెరిగిన పోలింగ్

కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించిన కలెక్టర్లు, కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు

సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా

ఉమ్మడి జిల్లా యంత్రాంగం కృషి బేష్

కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఈవీఎంలకు రక్షణ


ఈవీఎంలలో నిక్షిప్తమైన అభ్యర్థుల భవితవ్యం























# తీర్పు...ఇచ్చేశారు



మొదటి పేజీ తరువాయి..

జిల్లాల ఎస్పీలు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి బందోబస్తు ను పరిశీలించారు.

## గంట గంటకు పెరిగిన పోలింగ్...

పోలింగ్ శాతం గంట గంటకు పెరుగుతు వచ్చింది. జిల్లా యంత్రాంగం ప్రతి రెండు గంటలకో సారి పోలింగ్ శాతం ప్రకటించింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కాగా 9 గంటల కు అప్పటి వరకు అయిన పోలింగ్ శాతం ప్రకటించారు. మహబూబాబాద్ పరిధిలో 9 గంటల కు11. 94 శాతం నమోదు కాగా మధ్యాహ్నం మూడు గంటల కు 61. 23 శాతం , 5 గంటలకు 68.6 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు ప్రకటించారు. అదేవిధంగా వరంగల్ పరిధిలో 9 గంటలకు 8.97 శాతం నమోదు కాగా 11 గంటలకు 24.48 శాతం పోలింగ్ నమోదు అయింది. 1 గంట కు 41. 23 శాతం నమోద అయింది. మూడు గంటలకు 54. 17 శాతం నమోదు కాగా 5 గంటలకు 64. 08 శాతం పోలింగ్ నమోదు అయింది.



## ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు, ప్రముఖులు

వరంగల్ పార్లమెంట్ బిజేపి అభ్యర్థి ఆరూరి రమేష్ తన ఓటు హక్కు ను వి నియోగించుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఫాతిమా నగర్ లోని స్కూల్ లోని పోలింగ్ బూత్ నెంబర్ 175 లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం పోలింగ్ సరళిని బిజేపి పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆరూరి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ ప్రజలంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఓటు వేసేందుకు జనం చూ పిస్తున్న చొరవ మరువలేనిదన్నారు. ఓటు మీ జీవితాన్ని మరుస్తుందని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హనుకొండ



కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ ముల్కనూరులో ఓటు వేశారు. అదేవిధంగా హను మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు సిక్తా పట్నాయక్, పి. ప్రావీణ్య , జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ , మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు తదితరులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఈవీఎంల తరలింపు...

పోలింగ్ ముగిసిన తరువాత ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ సిబ్బంది ఈవీఎం లకు సీజ్ చేశారు. సోమవారం పోలింగ్ ముగిసిన అనంతరం ఎన్నికల సిబ్బంది వీటిని పోలీసుల భద్రత మధ్య వాహనాల్లో కట్ట దిట్టమైన భద్రత మధ్య వాటిని ఎంపిక చేసిన కేంద్రాల కు తరలించారు. ఈవీఎం ల తరలింపు రాత్రి వరకు కొనసాగింది. ఈవీఎం లను భద్ర పరిచిన అనంతరం మూడంచెల భద్రత ఏర్పాట్లు చేయడమే కాకుండా సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఈవీఎంలో భవితవ్యం

పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ముగియడంతో అందరి దృష్టి ఫలితాల పై పడింది. ఈవీఎంలలో ఎంపి అభ్యర్థుల భవితవ్యం నిక్షిప్తమైంది. ఫలితాల పై అభ్యర్థులతో పాటు ఓటర్ల లో కూడా ఉత్కంఠ నెలకొంది. గెలుపు ఎవరిని వరిస్తుందో అన్న దాని పై అంచనలు వేస్తున్నారు. నమోదు అయిన పోలింగ్ ఫలితాలు ఎలా ఉంటాయోనని అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు.

## పోలింగ్ సరళి పై చర్చ...

పోలింగ్ ముగియటంతో ఉమ్మడి జిల్లాలో ఎక్కడా చూసినా ఎన్నికల ఫలితాల పై నే చర్చ జరుగుతోంది. ప్రధాన రాజకీయ పార్టీ లైన బిజేపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు పోలింగ్ సరళి ని విశ్లేషించుకునే పనిలో నిమగ్నమయ్యారు. పోలింగ్ ప్రక్రియ పూర్తి కావడంతో పోలింగ్ సరళి , ఆయా బూత్ల వారీగా నమోదైన ఓట్ల వివరాల కు సంబంధించి పోలింగ్ శాతం తదితర వివరాలతో కూడికలు, తీసివేత లపై య అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. గెలుపుపై ఎవరి ధీమాలో వారు ఉన్నారు. అంతే కాకుండా పోలింగ్ బూత్ ల వారీగా ఓట్ల లెక్కలను సేకరించే పని లో నిమగ్నమయ్యారు. ప్రధాన రాజకీయ పార్టీ ల అభ్యర్థులు పార్టీ ముఖ్య నాయకులు, నేతలతో సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. సమావేశంలో ఓటింగ్ తీరు తెన్నులతో పాటు పార్టీ విజయావకాశాల ను ఎంపి అభ్యర్థులు విశ్లేషించుకోనున్నారు.



టీచర్స్ కాలనీ ఫేజ్ 1 లో కమ్యూనిటీ హాల్ లో కుటుంబ సభ్యులతో



# ఓటు రాజ్యాంగం కల్పించిన
# శక్తివంతమైన ఆయుధం





## వంచనగిరిలో ఓటుహక్కును వినియోగించుకున్న మంత్రి కొండా సురేఖ

### ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

### అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

గీసుగొండ మే13 మేజర్ న్యూస్ సూర్య :అభయ హస్తాన్ని అందించే పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వంచన గిరిలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంత్రి కొండా సురేఖ తన ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ ఓటుహక్కు ప్రజలకు రాజ్యాంగం కల్పించిన శక్తివంతమైన ఆయుధమని, ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుని బాధ్యత కలిగిన పౌరులుగా నిలవాలన్నారు. లౌకిక స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, ప్రజల స్వేచ్ఛని కాపాడుతూ, ప్రజలే కేంద్రంగా పనిచేస్తూ, అభయ హస్తాన్ని అందించే పార్టీకే పట్టం కట్టాలని మంత్రి సురేఖ ప్రజలకు సూచించారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల సాధనకై ప్రజలు తమ అమూల్యమైన ఓటును పూర్తి విచక్షణతో వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రజిత సారంగపాణి,మాజీ సర్పంచ్ రాజు తదితరులు ఉన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దంపతులు

పర్వతగిరి (మే 13) సూర్యా న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో తన స్వగ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీసమేతంగా విచ్చేసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. తాను పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థిగా గతంలో పోటీ చేసినప్పటికీ తన ఓటు హక్కును మాత్రం తన స్వగ్రామం పర్వతగిరి లోనే వినియోగించుకుంటున్నట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఎస్పీ దంపతులు



భూపాలపల్లి టౌన్ మే 13 మేజర్ న్యూస్ సూర్య:లోక్ సభ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే దంపతులు, సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.జిల్లా కేంద్రంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి సమీపంలోని కుందయ్యపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లోని పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు



ఏటూరునాగారం మే 13. మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో రాష్ట్రవ్యాప్తంగా సోమవారం రోజున జరుగుతున్నటువంటి లోక్ సభ ఎన్నికలలో జిల్లా పరిషత్ పాఠశాలలో బూత్ నంబర్ 51 లో బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీ నరసింహారావు వారి సతీమణి శ్రీలత క్యూ లైన్ లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే



తొర్రూర్ మే 13 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని మండల ప్రజా పరిషత్ ప్రైమరీ పాఠశాలలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## వడగండ్ల వానతో తడిసి ముద్దయిన వరి ధాన్యం...

### రోధిస్తున్న అన్నదాతలు



పరకాల రూరల్ మే 13 మేజర్ న్యూస్:నడి కూడ మండలం చౌటుపర్తి గ్రామంలో వడగండ్ల వానతో చేతికి అందిన పంట చేతులారా తడిసి ముద్దయింది. ఆదివారం రాత్రి కురిసిన వడగండ్ల వానకు వరి కోసిన అన్నదాతలు ధాన్యం ఆరబెట్టి ఇంట్లో ఉన్న సమయంలో ఆదివారం రాత్రి హఠాత్తుగా వడగాళ్లతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున వర్షం కురవడంతో వారి ధాన్యం తడిసి పోయాయని రైతులు రోదిస్తున్నారు. ఈ వడగండ్ల వానకు రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని వరి ధాన్యం తేమ శాతం చూడకుండా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయాలని ఎన్నడూ లేని విధంగా మే నెలలో వడగాళ్లతో కొడుతున్న వర్షాలకు అన్నదాతలు అతలాకుతలం కావడం జరుగుతున్నదని. అన్నారు అన్నదాతలు తడిసి ముద్దయిన వారి ధాన్యం సంచుల నుండి తీసి మళ్లీ ఆరవేయడం జరుగుచున్నది. వరి నాటు వేసి కలుపు తీసి కోత కోసి పెట్టుబడి పెట్టి మొత్తం అయిపోయిన తర్వాత పంట చేతికందే సమయానికి వడగాలులతో అకాల వర్షం కురిసి ఆగం చేసిందని అన్నదాతలు వాపుతున్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్ఎస్‌వైపే

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

### ఓటు వేసిన చల్లా దంపతులు



పరకాల, మే 13, మేజర్ న్యూస్: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలం తా బీఆర్ఎస్ వైపే ఉన్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని శ్రీ కుంకు మేశ్వర స్వామిని చల్లా దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు అనంతరం పోలింగ్ బూత్ కు వెళ్లి ఓటు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపు ఖాయమన్నారు. రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవడం ఖాయమని చల్లా ధర్మారెడ్డి అన్నారు.

# దేశంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం



### కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టే పార్టీలను ఓడించాలి

### రాష్ట్రములో మాదిరిగానే దేశంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

### జగ్గన్న పేటగ్రామములో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి సీతక్క

ములుగు, సూర్యా ప్రతినిధి మే 13 (మేజర్ న్యూస్): మంత్రి సీతక్క స్వగ్రామం ములుగు మండలంలోని జగ్గన్న పేట గ్రామములో సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రములో మాదిరిగానే దేశంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అని కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలని చూసే పార్టీలకు ప్రజలు తమ ఓటు అనే ఆయుధంతో చెప్తారని అన్నారు. దేశములో ఇప్పుడు ఉన్న ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్నారు. ప్రజలు గమనించాలి దేశములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది ఈ సందర్భంగా సీతక్క జోష్యం చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కర్తవ్యం కొరకు వెళ్తూ కడతీరాలకు..

### రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

### మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



రఘునాథపల్లి మే 13 మేజర్ న్యూస్ సూర్య: ఓటు హక్కును వినియోగించుకోవాలనే తపన రోడ్డు ప్రమాదం తో తమ నిండు ప్రాణాలను బలి తీసుకుంది. హైదరాబాద్ బీబీనగర్ లో రోజువారి కూలి చేసుకొని బ్రతుకుతున్న వరంగల్ ఎస్ఆర్ఆర్ తోట కు చెందిన తెలకలపల్లి రవీంద్ర (35) తెలకలపల్లి జ్యోతి (32) తెలకలపల్లి భవిష్ (10) ద్విచక్ర వాహనం మీద వరంగల్ కు వెళ్తూ రఘునాథ్ పల్లి సమీపంలో జాతీయ రహదారి ఆనుకొని ఉన్న మొబైల్ టిఫిన్ సెంటర్ వద్ద ఆగి టిఫిన్ చేస్తుండగా హైదరాబాదు నుండి వరంగల్ వైపు వెళ్తున్న ఆర్టీసీ గరుడ బస్సు (టీఎస్ 09 జెడ్ 8051) రోడ్డు దాటుతున్న వ్యక్తిని తప్పించబోయి మొబైల్ టిఫిన్ వాహనం మీదకి దూసుకెళ్లింది ఈ క్రమంలో టిఫిన్ చేస్తున్న కుటుంబం లో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందారు క్యాంటీన్ నిర్వాహకులు రఘునాథపల్లి మండలం సోమయ్య కుంట తండా చెందిన నునావత్ శ్రీకాంత్, నునావత్ సంతోష్ తీవ్ర గాయాలతో హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దూదిమెట్లనరేష్ తెలిపారు.









# చేతికందే దశలో చేజారిన వరి పంట



వరి రైతు కంట కన్నీరు

కోత దశలో దెబ్బతీసిన భారీ వర్షం

అతలాకుతలమైన రైతాంగం

ఈదురు గాలులు భారీ వర్షానికి నేలమట్టమైన వరి పంట

వాగు వెంట నీట మునిగిన పంట పొలాలు

ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు





గణపురం మే 13 మేజర్ న్యూస్ సూర్య: చేతికందే దశలో వరి పంట చేజారింది. ధర మంగళవారం కురిసిన వర్షంతో వరి కోతలు మరో 10 రోజులు ఆలస్యం కావడం తిరిగి మళ్లీ భారీ వర్షం ఆదివారం కురవడంతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. మరో 15 రోజులైతే మండలంలో వరి కోతలు పూర్తయ్యేవి ఈ సమయం లోనే భారీ వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. ఆదివారం కురిసిన భారీ వర్షాలకు వరి పంటలు పూర్తిగా నేలవాలయి. గత మంగళవారం కురిసిన వర్షాలతో వరి పంటలకు నష్టం వాటిలినప్పటికీ ఆదివారం రాత్రి గంటకు పైగా కురిసిన భారీ వర్షంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. గణపురం మండల కేంద్రానికి చెందిన గోరంట్ల శేషగిరిరావు ప్రశాంత్ రావులకు చెందిన సుమారు 400 బస్తాల ధాన్యం ఆరబోయగా ఆదివారం కురిసిన భారీ వర్షానికి ధాన్యం పూర్తిగా కొట్టుకుపోయి నీటిలో తేలియాడింది. భారీ వర్షం లో చేసేదేమీ లేక చేతులెత్తేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా మూరంచ వాగు వెంట వందలాది ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి. నగరంపల్లికి చెందిన గొర్రె ఎల్లేశ్వర్ యాదవ్ కు చెందిన సుమారు 5 ఎకరాల వరి పంట పూర్తిగా నీటిలో మునిగి మొలకలు వచ్చాయి. కోతలు పూర్తిచేసి ఆర పోసిన ధాన్యానికి గణపురం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో భారీ నష్టం వాటిల్లింది ఇప్పటికే మండలంలో వరి కోతలు ప్రారంభమైనప్పటికీ మరో వారం రోజుల్లో ఊపందుకొనున్నాయి. ప్రస్తుతం వరి పంటలు రైతులకు చేతికందే దశలో ఉండగా భారీ వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. దీంతో రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతికందే దశలో వరి పంట చేజారి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## ఓటు హక్కు ను ఉపయోగించుకున్న బీఆర్ఎస్ నేతలు





మహబూబాబాద్ ప్రతినిధి, మే13, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ లో బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితకుటుంబ సభ్యులతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు.అదే విధంగా మహబూబాబాద్ జిల్లాకేంద్రం లో ఎమ్మె ల్సీ తక్కెళ్ళ పల్లి రవీందర్ రావు-సంధ్యారాణి దంపతు లు ఓటుహ క్కును వినియోగించుకున్నారు.కురవి మండలం పెద్దతండాలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, భారాస నాయకులు గుగులోత్ శ్రీరాం నాయక్ లు కుటుంబ సభ్యులతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు. మాజీఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్-డాక్టర్ సీతమహాలక్ష్మి దంపతులు ఓటుహక్కు వినియోగించుకున్నారు.







## గీసుగొండ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన డిసిపి రవీందర్

గీసుగొండ మే 13 మేజర్ న్యూస్ సూర్య: మండలకేంద్రం లోని పోలింగ్ స్టేషన్ ను వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ పులిగిల్ల రవీందర్ సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకుంటున్న యువతీ యువకులతో సరదాగా ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశభవిష్యత్తు ఓటరు చేతిలోనే ఉంటుందని, ముఖ్యంగా యువత మీద ఆధారపడి ఉంటుందని,ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతిఒక్కరు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.



## ప్రతి ఒక్కరు ఓటు వేయాలి

**పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ**

**ఓటు వేసిన చైర్పర్సన్ దంపతులు**



పరకాల, మే 13, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించుకోవాలని పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. సోమవారం పరకాల మున్సిపల్ పరిధిలోని బాలుర హై స్కూల్‌లోని 42వ బూత్‌లో పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ దంపతులు ఓటు వేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఓటు భారత రాజ్యాంగం అందరికి కల్పించిన హక్కు అని అందరూ బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించుకోవాలన్నారు.

## సూర్య హాస్పిటల్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

పరకాల ,మే 13 , మేజర్ న్యూస్: పరకాలలోని సూర్య హాస్పిటల్ లో పేషెంట్లకు సూర్య హాస్పిటల్ అధినేత, మెపా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, కొత్తగట్టు కృష్ణస్వామి ల ఆధ్వర్యంలో సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండల దృష్ట్యా పేషెంట్లకు మజ్జిగ అందజేయడం సంతృప్తిగా ఉందని తెలిపారు. ఎండల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎండలలో అనవసర ప్రయాణం చేయవద్దని, మా హాస్పిటల్ కు వచ్చిన పేషెంట్లకు అండదండగా ఉంటామని వారు పేర్కొన్నారు. వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటామని వారికి అన్నివేళలా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పవన్, హాస్పిటల్ స్టాఫ్,పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నడికుడలో చూడ ముచ్చటగా మోడల్ ఉమెన్స్ పోలింగ్ కేంద్రం

**హర్షం వ్యక్తం చేస్తున్న ఓటర్లు**



పరకాల రూరల్ మే 13 మేజర్ న్యూస్: నడి కూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఓటర్లను ఆకట్టుకునేందుకు 33వ పోలింగ్ కేంద్రం మోడల్ ఉమెన్స్ పోలింగ్ కేంద్రం సెక్టార్ అధికారి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి సందీప్ సంబంధిత అధికారులు చూడ ముచ్చటగా తీర్చిదిద్దడంతో సోమవారం గ్రామంలోని ఓటర్లు పోలింగ్ కేంద్రానికి చేరుకొని ఓటు హక్కును వినియోగించుకునే సమయంలో చూడముచ్చటగా అన్ని హంగులతో ముస్తాబు చేయడం ఇందులో మేము ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. మోడల్ ఉమెన్స్ పోలింగ్ కేంద్రంలో ఉమెన్స్ పోలింగ్ అధికారులకు రుమాలతో ఓటర్లను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్ది మహిళా ఓటర్లకు ఒక పువ్వు ఇచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా బూతు ఉమెన్స్ పోలింగ్ అధికారులు ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ఇలా చేయడం వలన పోలింగ్ శాతం కూడా చాలా పెరిగే అవకాశాలు ఉన్నాయని ఓటర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఓటర్లందరూ తప్పకుండా ఓటు వేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**ఓటు హక్కును వినియోగించుకున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్**

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 13, మేజర్ న్యూస్ : జిల్లాలోని





ఓటర్లందరూ తప్ప కుండా ఓటు వేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ ఆరడ్స్ కళాశాలలో పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును కలెక్టర్ సిక్త పట్నాయక్ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లా లోని ఓటర్లందరూ తప్పకుండా ఓటు వేయాలని కోరారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా అధికారులు



మహబూబాబాద్ ప్రతినిధి13, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని మార్వాడి బజారు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పోలింగ్ బూత్ 232లో మహబూబాబాద్ అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు) లెనిన్ వత్సల్ పోలింగ్ సరళిని పరిశీలించి ఓటుహక్కు వినియోగించుకున్నారు.అదే విధంగా మహబూబాబాద్ పోలింగ్ స్టేషన్ 237 నెంబర్ లో జిల్లా పరిషత్ హైస్కూల్ (రామాస్)లో కుటుంబ సమేతంగా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) యం. డేవిడ్ ఓటు హక్కును వినియోగించు కున్నారు. మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ మహబూబాబాద్ లో క్యూలో నిలబడి ఓటువేశారు. తాము ఓటుహక్కు వినియోగిం చుకున్న అనంతరం ప్రతి ఒక్కరూ ఓటువేయాలని కోరారు. మహబూబాబాద్ ఆయన వెంట మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు, టౌన్ సిఐ దేవేందర్ లు ఉన్నారు.



## ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి



మహబూబాబాద్ ప్రతినిధి13, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మండల విద్యాధికారి కార్యాలయం పరిధి లోని 229 పోలింగ్ కేంద్రాన్నీ జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేసి పోలింగ్ సరళిని పరిశీలించి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తయిన యువతి యువకులు తమ తమ ఓటు హక్కును వినియోగించాలని అన్నారు.

## పోలింగ్ సరళని తెలుసుకుంటున్న బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్



పర్వతగిరి (మే 13 )సూర్యా న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు ఆరు పోలింగ్ బూతులను వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ సందర్శించారు. పోలింగ్ సరళి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. బిజెపి నాయకులు కొండేటి శ్రీధర్ రంగు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ ప్రావీణ్య



వరంగల్ టౌన్, 13 మే, మేజర్ న్యూస్: లోక్ సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం వరంగల్ పశ్చిమ అసెంబ్లీ సెగ్మెంట్ లోని హంటర్ రోడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల పోలింగ్ సజావుగా జరుగుతున్నదని, ఓటు హక్కును తాను బాధ్యతగా వినియోగించుకున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు తమకు అందించిన పోలింగ్ స్లిప్పులతో పాటు ఓటర్ ఐ.డి. కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకొని వచ్చి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ఎన్నికలో మనమంతా భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్క ఓటరు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని సంరక్షించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.





## ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ దంపతులు



జనగామ అర్బన్, మే, 13, మేజర్ న్యూస్: జనగాం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సతీమణితో కలిసి సోమవారం ప్రిస్టన్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పోలింగ్ ప్రశాంతం




పరకాల, మే 13, మేజర్ న్యూస్ : పరకాల పట్టణంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఉదయం 7 గంటలకు నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఓటర్లు ఉత్సాహంగా ఓటేశారు. ఉదయం 7 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి ఓటు వేసేందుకు అసక్తి కనబరిచారు. పోలింగ్ మందకొడిగా ప్రారంభమైన తరువాత పెరుగుతు వచ్చింది.






## పోలింగ్ సరళిని పరిశీలించిన మహబూబాద్ ఎంపీ అభ్యర్థి



తాడ్వాయి మే 13 మెజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను మహబూబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ సోమవారం పరిశీలించి పోలింగ్ సరళి విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్,మజి పి ఎ సి ఎస్ సొసైటీ చైర్మన్ పాక సాంబయ్య, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దోర, సింగిల్ విండో డైరెక్టర్ జగన్,సీనియర్ నాయకులు బండారు చంద్రయ్య, జైపాల్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న తొర్రూరు 9వ వార్డ్ కౌన్సిలర్ చకిలేల అలివేణి నాగరాజ



తొర్రూరు మే 13 మేజర్ న్యూస్ ( సూర్య) : తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ చకినేలేల.అలివేణి నాగరాజు, తమ ఓటు హక్కును వార్డులోని కార్యకర్తలతో కలిసి వినియోగించుకున్నారు. వార్డులోని ముఖ్య కార్యకర్తలు గుమ్మడవెల్లి శ్రీనివాస్ నిమ్మల శేఖర్, మారోజు నరేష్ గంధం తిరుపతి, మహంకాళి. వెంకటేశ్వర్లు, ముఖ్య కార్యకర్తలతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# చర్లపల్లి లో మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరం: చాడా తిరుపతిరెడ్డి

పరకాల రూరల్ మే 13 మేజర్ న్యూస్: నడి కూడ మండలం చర్లపల్లి గ్రామంలో వినూత్న రూపంలో మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్లపల్లి గ్రామంలో ఏ ఎన్నికలు వచ్చినా రంగురంగుల హంగులతో ఓటర్లను ఆకట్టుకునే మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఐదు సంవత్సరాల గ్రామ సర్పంచ్ గా నేను చేసిన పరిపాలనలో గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని ఎన్నో అవార్డులు అందుకోవడం జరిగిందని వారు అన్నారు. మోడల్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉదయం నుండే ఓటర్లు బార్లు తీసి ఓటు హక్కు వినియోగించుకున్నారని పోలింగ్ శాతం కూడా పెరిగిందని వారు అన్నారు. పోలింగ్ శాతం పెంచేందుకు అధికారులు వినూత్నంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని తెలిపారు.



# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### 60.3 శాతం నమోదు

### అవాంతరాలు జరగకుండా పోలీసుల పహారా

మంగపేట, మే 13, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో 50 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించగా మొత్తం 39 వేల ఓటర్లకు గాను సాయంత్రం 5 గంటల వరకు 23,542 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని సంబంధిత అధికారులు తెలిపారు. దీనితో 60.3 శాతం ఓటింగ్ నమోదు అయినట్టు ఎన్నికల అధికారులు వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంతరాలు చోటుచేసుకోకుండా స్థానిక ఎస్ ఐ గోదరి రవి కుమార్ ఆధ్వర్యంలో సివిల్ మరియు సీఆర్పీఎఫ్ బలగాలు పహారా కాసారు. అదేవిధంగా ఎన్నికలు ముగిసే వరకు ఎస్ ఐ ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పరిస్థితిలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు తీసుకున్నట్టు ఆయన తెలిపారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి, ఓటర్ల ఇంటి వద్ద నుంచి పోలింగ్ కేంద్రాలకు తీసుకుని వచ్చి వీలు చైర్ ద్వారా పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ వివోఏలు ఓటు వేపించారు. వేసవి కాలం కావడంతో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా టెంట్లు వేసి కూల్ వాటర్ సదుపాయం ఏర్పాటు చేశారు. హెల్త్ సిబ్బంది ఆధ్వర్యంలో క్యాంపులు ఏర్పాటు చేశారు.అదేవిధంగా ఓటర్లకు గ్రామ బిఎల్ ఓ లు ముందు రోజే ఓటర్ స్లిప్ లు అందజేశారు. స్లిప్ లు లేని వారికి ఓటర్ కేంద్రం వద్ద స్లిప్ లు రాసి ఇచ్చారు. పలువురు ఓటర్లు ఎన్నికల కమిషన్ విధించిన సమయం దాటి పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటు వేయడానికి రావడంతో ఎన్నికలు నిర్వహించు అధికారులు అనుమతించక



పోవడంతో వెనుదిరిగారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే పార్లమెంట్ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు సుముఖత చూపలేదని పలువురు అన్నారు.

### -పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి

మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడి అత్యధిక మెజారిటీతో గెలువనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ రావడం ఖాయమని ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త విజయోత్సవ సంబరాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు.





# దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### పరకాల పోలీస్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ నాయకుల ధర్నా

పరకాల, మే 13, సూర్య న్యూస్ : బీఆర్ఎస్ నాయకుడు చిట్టిరెడ్డి రత్నాకర్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం



వ్యక్తం చేస్తూ సోమవారం సాయంత్రం బీఆర్ఎస్ నాయకులు పరకాల పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. రత్నాకర్ రెడ్డి పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలంటూ నినాదాలు చేశారు. రత్నాకర్ రెడ్డి పై దాడి చేసిన సంఘటన తెలియడం తో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పోలీస్ స్టేషన్ కు వచ్చి బాధితుని పరామర్శించారు. అకారణంగా రత్నకర్ రెడ్డి పై దాడి చేసిన వారి పై కేసు నమోదు చేసి అ రెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ ఎదుట చేపట్టిన ధర్నా పరకాలలో ఉద్రిక్తత నెలకొంది. రత్నాకర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్త చేస్తున్నట్లు పరకాల సిఐ రవి రాజు

